

లక్షబిల్వార్చన నిర్వహిస్తున్న భక్తులు

ఆనవాళ్లు కోల్పోతున్న మెట్లబావి



కొడంగల్‌లోని గాడిబావి శివాలయం సమీపంలో నిజాం కాలంలో నిర్మించిన మెట్లబావి ఆనవాళ్లు కోల్పోతోంది. దీన్ని ఎవరూ పట్టించుకోక పోవడంతో బావిలో చెత్తాచెదారం చేరి గోడలపై చెట్లు మొలిచాయి. మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవ చూపి హైదరాబాద్‌లోని బన్సిలాల్‌పేట మెట్లబావి తరహాలో తీర్చిదిద్దితే పర్యాటక ప్రదేశంగా మారుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బావికి సమీపంలోనే పురాతన శివాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయం ఉంది.

- కొడంగల్‌రూరల్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి)

పాంబండపై పచ్చదనం



ప్రకృతికి పెట్టింది పేరు పాంబండ దేవాలయం. పాంబండపై నుంచి ఎటు చూసినా భూమికి పచ్చాని రంగేసినట్లు ప్రకృతి గీసిన చిత్రం కనువిందు చేస్తోంది. ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలకు చెట్లు చిగురించాయి. పంట పొలాల్లో విత్తనాలు మొలకెత్తాయి. వరినాట్లు ఊపందుకున్నాయి. పాంబండకు వచ్చిన వారికి చుట్టూ కనిపిస్తున్న పచ్చదనం రంజింపజేస్తోంది.

- కులకచర్ల, ఆగస్టు10(ఆంధ్రజ్యోతి)

కనుల పండువగా లక్షబిల్వార్చన



శ్రావణ మాసం సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన కనుల పండువగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయ ధర్మకర్త ఆత్మలింగం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరశైవ సమాజం ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వీరశైవ సమాజం అధ్యక్షులు విజయ్‌కుమార్, చెక్క వీరన్న, గంగాడ వీరేశం, దయానందస్వామి, కోటిలింగం, భక్తులు పాల్గొన్నారు.

- వికారాబాద్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి)

అలరించిన హరికథ



కీసర, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): కీసరగుట్ట శ్రీభవానీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో హరికథ కళాకారులు భక్తులను అలరించారు. తెలంగాణ హరికథ కళాకారులచేత ఆదివారం ఆలయ మహా మండపంలో హరికథా కార్యక్రమం నిర్వహించారు. సంస్కృతీ సంప్రదాయాలను కాపాడేందుకు ప్రభుత్వం హరికథ కార్యక్రమాలు నిర్వహిస్తూ శ్రోతలను అలరిస్తున్నట్లు కళాకారుల బృందం తెలిపింది.

కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి



గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

తాండూరు రూరల్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రంగ సీసీఐ కర్మాగారం తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కరన్‌కోట్‌లోని ప్రభుత్వ రంగ సీసీఐ కర్మాగారంలో పనిచేస్తున్న 119 మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడంతో నిరసనలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం కరన్‌కోట్‌లోని మహాత్మా గాంధీ, అంబేడ్కర్ విగ్రహాలకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విధుల్లోనుంచి తొలగించడం వల్ల కుటుంబాలు వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ స్పందించి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, తుపాకుల అనిల్, నాయకులు జర్నప్ప, కార్మికులు రవి, రాజు ఉన్నారు.



రైతు బీమాకు వేళాయె!

13వరకు కొత్త దరఖాస్తులకు అవకాశం

ఆరుగాలం కష్టపడే రైతన్నలను ఆదుకునేందుకు 'భరోసా' అందించడమే కాకుండా వారి కుటుంబాల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు ప్రభుత్వం రైతు బీమా పథకం అమలు చేస్తోంది. పంటలు నష్టపోయి, అప్పులు పెరిగి భవిష్యత్తుపై ఆశలు కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారి కుటుంబాలకు ఆసరాగా నిలిచేందుకు ఈ పథకం అమల్లోకి వచ్చింది. ఏటా ఆగస్టు 14 నుంచి తర్వాతి ఏడాది ఆగస్టు 13వ తేదీ వరకు రైతు బీమా పథకం కాల పరిమితి అమల్లో ఉంటుంది. కాగా, జిల్లాలో ఈ ఏడాది 15,920 మంది రైతులు కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు పొందారు.

- 12వ తేదీ వరకు సవరణలకూ..
- జిల్లాలో బీమా పథకంలో 1,49,882 మంది
- 15,920 మందికి ఈ ఏడాది కొత్త పాస్‌బుక్స్
- సద్వినియోగం చేసుకోవాలంటున్న అధికారులు

వికారాబాద్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): గత ప్రభుత్వం ప్రారంభించిన రైతుబీమా పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోంది. జిల్లాలో అధికంగా వ్యవసాయంపైనే ఆధార పడి ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారు. ఈ పథకం ద్వారా చనిపోయిన రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు బీమా పరిహారంగా అందిస్తుంది. ఆగస్టు మొదటి వారంలోనే రైతు బీమా పథకానికి అర్హులైన రైతుల నమోదు, అనర్హుల తొలగింపు ప్రక్రియ పూర్తి కావాలి. ఏటా జూలై చివరి వారంలోనే ఈ ప్రక్రియ ప్రారంభించాల్సి ఉండగా, ఈ ఏడాది ఈ ప్రక్రియ ఆలస్యంగా ప్రారంభం కావడంతో రైతు బీమా వర్తింపుపై రైతుల్లో సందిగ్ధత నెలకొంది. కొత్తగా రైతు బీమాకు అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం వ్యవసాయాధికారులను ఆదేశించింది. రైతు బీమా కోసం అర్హులైన రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరించడమే కాకుండా ఆ వివరాలను యాప్‌లో నమోదు చేసే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

బీమా పథకంలో 1,49,882 మంది

జిల్లాలోని 20 మండలాల పరిధిలో పట్టా పాస్ పుస్తకాలు ఉన్న రైతులు 3,18,462 మంది ఉండగా, వారిలో 1,49,882 మంది రైతులు రైతు బీమా పథకానికి నమోదు చేసుకున్నారు. కాగా, వివిధ కారణాలతో 78,609 మంది రైతులు దరఖాస్తు చేసుకోలేదు. కాగా, అర్హులైనవారు

మిగతా 8వ పేజీలో...

రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కొత్త పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా పథకం వర్తించేందుకు తమ పట్టా పాస్ పుస్తకాలు, నామినీ ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాల జిరాక్స్ కాపీలతో 13వ తేదీలోగా వ్యవసాయాధికారులను సంప్రదించాలి. ఇప్పటికే నమోదు చేసుకున్న రైతుల వివరాల్లో ఏమైనా సరి చేయాల్సి ఉంటే సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవలి. ప్రభుత్వం కల్పించిన అవకాశం రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

- రాజారత్నం, జిల్లా వ్యవసాయాధికారి, వికారాబాద్



ప్రసాద్‌కుమార్‌ను ఆశీర్వదిస్తున్న అర్చకుడు

వైభవంగా మైసమ్మ విగ్రహ పునః ప్రతిష్ఠాపన

» పూజలు నిర్వహించిన స్పీకర్ ప్రసాద్‌కుమార్

తాండూరు, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని బెల్కటూర్ గ్రామ శివారులోని రెండురోజులపాటు కొనసాగిన మైసమ్మ విగ్రహ పునః ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఆదివారంతో ముగిశాయి. శనివారం అర్చకులు వేద మంత్రోచ్చరణల మధ్య మైసమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించి అభిషేకం, జలాధివాసం, ధాన్యాధివాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్పీకర్ ప్రసాద్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



మట్టి గణేశ్‌లను పరిశీలిస్తున్న రాజ్‌కుమార్

మట్టి గణపతులనే పూజిద్దాం

తాండూరు, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఇంట్లో, అలాగే వినాయక మండపాల్లో మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజిద్దామని బీసీ జాతీయ కార్యవర్గ సభ్యుడు కందుకూరి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం తాండూరులో మట్టి గణపతుల తయారీని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. కాగ్నా నది కాలుష్య నివారణకు తోడ్పడుతుందని చెప్పారు. మట్టి వినాయక విగ్రహాల వినియోగం ద్వారా ఈ వృత్తిపైన ఆధారపడే ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కుమ్మరి కులస్తులు ఈ విగ్రహాల తయారీతో ఉపాధి పొందాలని సూచించారు. ఎనిమిది అంగులాల నుంచి ఐదు అడుగుల వరకు వివిధ పరిమాణాల్లో మట్టి వినాయక విగ్రహాలు తయారు చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు సయ్యద్ షుకూర్, గడ్డం వెంకటేశ్, నవీన్, జగదీశ్వర్, సిద్దార్థగౌడ్, రాము, వివేక్, కార్తిక్, మహిళ నాయకురాలు నర్సమ్మ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.



క్రమబద్ధీకరణకు మోక్షమెప్పుడో!

లబ్ధిదారులకు తప్పని ఎదురుచూపులు

- జీవో 59 కింద రెగ్యులరైజ్‌కు లభించని మోక్షం
- మేడ్చల్ జిల్లాలో 12,589 దరఖాస్తులు

డీడీలు చెల్లించినా కదలని ఫైళ్లు

మేడ్చల్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకుని ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న పేదలకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 59 జీవో కింద క్రమబద్ధీకరణకు అవకాశం ఇచ్చింది. దీంతో తమ ఇళ్లను క్రమబద్ధీకరించుకోవచ్చని ఆశతో డబ్బులు చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు. ఏళ్లు అవుతున్నా అయినా నేటికీ మోక్షం లభించడం లేదని వాపోతున్నారు. రాష్ట్రంలోనే మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో అత్యధికంగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవి పెండింగ్‌లో ఉండగానే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రెండో విడత దరఖాస్తులను సైతం సేకరించింది. దీంతో జిల్లా వ్యాప్తంగా మొత్తంగా క్రమబద్ధీకరణకు 12,589 దరఖాస్తులు వచ్చాయి.

ఏళ్లుగా పెండింగ్‌లోనే..

అప్పట్లో దరఖాస్తులను పరిశీలించిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్రమబద్ధీకరించుకునేందుకు అప్పటి మార్కెట్ రేటు ప్రకారం డీడీలు చెల్లించాలని లబ్ధిదారులకు సూచించారు. దరఖాస్తుల ప్రకారం ఫీజు ఎంత చెల్లించాలో నిర్ణయించి వారికి

మిగతా 8వ పేజీలో...

బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

తాండూరు, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రం పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తాండూరు పట్టణంలో సీపీఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి చర్చించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల కోసం 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీలను మోసం చేస్తూ పార్లమెంటులో చట్టం చేయకుండా తత్సారం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి సైతం రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేనట్లు కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, నాయకులు ఆశీర్వాదం, కృష్ణ, బస్వరాజ్, ప్రజాసంఘాల జిల్లా నాయకులు రత్నం పాల్గొన్నారు.

ఫీల్డ్‌లోకి సర్వేయర్లు

- మండలానికి 10 మంది
- చొప్పున కేటాయింపు
- భూ భారతిలో పోర్టల్‌లో
- రిజిస్ట్రేషన్లకు సర్వే మ్యాప్
- దరఖాస్తుల పరిష్కారానికి
- తొలి అడుగు

7

- జిల్లాలో 200 మందికి శిక్షణ

జోరు వాన

పొంగి పొర్లిన వాగులు, వంకలు

- ఉప్పొంగిన ఈసీ, మూసీ వాగులు.. పలు చోట్ల వర్షానికి కూలిన ఇళ్లు
- అలుగెత్తిన శివసాగర్.. నీట మునిగిన వరి, బొప్పాయి పంటలు
- కందవాడలో అత్యధికంగా 54.3మి.మీ వర్షపాతం

వికారాబాద్/బషీరాబాద్/బొంరాస్‌పేట్/రంగారెడ్డి అర్బన్, ఆగస్టు10(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో జోరువానలు కురుస్తున్నాయి. ఆదివారం ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. దీంతో ఈసీ మూసీ నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. రంగారెడ్డి జిల్లాలోని హిమాయత్‌సాగర్, గండిపేట జలాశయాల్లోకి భారీగా వరద నీరు చేరుతుంది. చేవెళ్ల మండలం దేవరంపల్లి, పామెన వాగు, శంకర్‌పల్లి మండలం పతేపూర్ వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వికారాబాద్ జిల్లాలోని తాండూరు, ధారూరు, బొంరాస్‌పేట్, కోట్‌పల్లి మండలాల్లో భారీ వర్షం కురిసింది. వికారాబాద్, పెద్దేముల్, యాలాల్, బషీరాబాద్, దోమ, చౌడాపూర్, పూడూరు, నవాబ్‌పేట్ బంట్వారం మండలాల్లో మోస్తరు వర్షం కురిసింది. గంటకు పైగా కుండపోతగా కురిసిన వర్షానికి వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శివారెడ్డిపేట చెరువు అలుగెత్తి ప్రవహించింది. ఇప్పటికే అలుగెత్తిన సర్పన్‌పల్లి ప్రాజెక్ట్ నుంచి వరద నీరు ఉధృతంగా

మిగతా 7వ పేజీలో..



అత్తెల్లి వద్ద నీటిలో మునిగిన పంట



బూర్గుపల్లి వాగులో ఆగిన ఆటోను తాళ్లు కట్టి బయటకు లాగుతున్న స్థానికులు

కూలిన మూడు ఇళ్లు

గత రెండు, మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మూడు ఇళ్లు కూలిపోయాయి. బషీరాబాద్ మండలంలోని పర్వత్‌పల్లి, రెడ్డిఘణాపూర్, నవాంద్గీ గ్రామాల్లో భారీ వర్షానికి ఇళ్లు తడిసి కూలిపోయాయి. దీంతో ఆయా కుటుంబాలు రోడ్డున పడ్డాయి. పర్వత్‌పల్లిలో శనివారం అర్ధరాత్రి మంగళి మల్లప్ప ఇల్లు కూలిపోయింది.

నీట మునిగిన పంటలు

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు పొంగి ప్రవహించడంతో పరీవాహక ప్రాంతాల్లో పంట పొలాలు జలమయమయ్యాయి. పంటలు నీటిలో మునిగిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలు నీట మునగడంతో తాము తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు.

వేంకటేశ్వరాలయానికి విరాళాల వెల్లువ

షాద్‌నగర్ అర్బన్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): పెద్దజానమ్మపేట లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే మహాకుంభప్రోక్షణ, పవిత్రోత్సవాలకు భక్తులు భారీగా విరాళాలు ఇస్తున్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు సమక్షంలో వార్డు మాజీ సభ్యుడు గోపాలకృష్ణ 51వేలు, కాంగ్రెస్ నాయకుడు నలమోని భిక్షపతి 21వేలు, రిటైర్డు టీచర్ పులిపాటి విశ్వనాథం రూ.21,999 విరాళం ఇచ్చారు. ఈ నెల 15నుంచి 20వ తేదీ వరకు ఉత్సవాలను నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానపూజారి శ్రీనివాసాచార్యులు, ఆలయ అభివృద్ధి పర్యవేక్షలు పరిగి వెంకటసాయిశ్వర్‌రెడ్డి, ఒగ్గు కిషోర్, కానుగు రాంభూపాల్, గంధం ఆనంద్ పాల్గొన్నారు.



విరాళాలు ఇస్తున్న భక్తులు


మాట్లాడుతున్న విక్రమ్ రెడ్డి

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

ఆమనగల్లు, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. గ్యారంటీల పేరుతో ఓట్లు వేయించుకొని కాంగ్రెస్ ప్రజలను మోసగించిందన్నారు. సోమవారం నిర్వహించే మహాధర్నా కు సంబంధించి ఆదివారం ఆమనగల్లులో బీజేపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు శ్రీను, జిల్లా కౌన్సిల్ మెంబర్ చెక్కాల లక్ష్మణ్‌లతో కలిసి విలేకరులతో విక్రమ్‌రెడ్డి మాట్లాడారు. ఆరు గ్యారంటీల అమలు కోసం బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టే మహాధర్నాకు పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. సమావేశంలో పార్లమెంట్ బీజేపీ కో-కన్వీనర్ రవిరాథోడ్, నాయకులు శ్రీనువాస్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి


మహిళతో మాట్లాడుతూ సమస్యలు తెలుసుకుంటున్న ఏసీపీ కేపీవీ రాజు

యాచారం, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి):యువకులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్ తీసుకొని జీవితాలను, ఆరోగ్యాన్ని నాశనం యేసుకోవద్దని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీరాజు అన్నారు. ఆదివారం యాచారం, తాటిపర్తి, చిన్నతూండ్ల, నందివనపర్తి గ్రామాల్లో పర్యటించి ప్రజాసమస్యలు తెలుసుకున్నారు. యాచారంలో బైక్ నడుపుతున్న ఓ మైనర్ బాలుడిని ఆపి 18ఏళ్లు నిండాకుండా వాహనాలు నడపడం నేరం అని కౌన్సిలింగ్ ఇచ్చారు. నందివనపర్తిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. తాటిపర్తిలో ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. చిన్నతూండ్లలో బోనాల ఉత్సవాలను పర్యవేక్షించారు. ఆయన వెంట సీఐ ఎ.నందీశ్వర్ రెడ్డి, గ్రీన్ ఫార్మాసిటీ సీఐ సత్యనారాయణ, ఎస్సై మధు ఉన్నారు.


కుర్మిద్దలో ప్రజలకు వివరిస్తున్న బీజేపీ నాయకులు

పంచాయతీ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

యాచారం, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని మండలం బీజేపీ అధ్యక్షుడు విజయ్ నాయక్ అన్నారు. ఆదివారం కుర్మిద్ద, తాటిపర్తి గ్రామాల్లో మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా గ్రామాల్లో పార్టీ కార్యకర్తలతో కలిసి పర్యటించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలను వివరించారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించి గ్రామాల్లో స్థానిక ప్రజా ప్రతినిధుతో అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం దృష్టిసారించాలన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవులను దక్కించుకునేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకొచ్చిన కాంగ్రెస్‌కు తగిన బుద్ధిచెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకుడు తాండ్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


దీక్షలో జేఏసీ నాయకులు

280వ రోజుకు మండల సాధన రిలేదీక్ష

తలకొండపల్లి, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్ర సాధనకు అవసరమైతే ఆమరణ నిరహార దీక్షలు చేస్తామని గట్టిప్పలపల్లి జేఏసీ నాయకులు ప్రకటించారు. గట్టిప్పలపల్లిని మండలం చేసే వరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు. మండలంలోని గట్టిప్పలపల్లిని మండలంగా చేయాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారానికి 280వ రోజుకు చేరాయి. జేఏసీ, వివిధ పార్టీల నాయకులు, యువకులు, మెదక్‌పల్లి, వెంకట్రావ్‌పేట, బొమ్మరాశిపల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. 11 పంచాయతీలను కలిపి గట్టిప్పలపల్లిని మండలం చేయాలని మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్‌చైర్మన్ శరత్ చంద్ర, ఆంజనేయులుగౌడ్, కార్యదర్శి అనిల్ కోరారు.

కార్యకర్తలను కాంగ్రెస్ కాపాడుకుంటుంది

కడ్తాల్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): కార్యకర్తలను కాంగ్రెస్‌పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, వారికి ఏ ఆపదొచ్చినా ఆదుకుంటుందని టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మనిషి జీవితకాలంలో చేసిన మంచి పనులు మరణానంతరం కూడా కీర్తింపబడతాయని పేర్కొన్నారు. రావిచెడ్‌లో ఇటీవల మృతిచెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కృష్ణయ్యగౌడ్ సంతాప కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించగా, శ్రీనివాస్‌గౌడ్ హాజరై చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విఠలయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ బొప్పిడి గోపాల్, జనార్దన్‌గౌడ్, రాంచంద్రయ్యగౌడ్, రమేశ్‌గౌడ్, హీరాసింగ్, శివ, మల్లేశ్, రవి, శ్రీకాంత్, వినోద్, తులసీరామ్ పాల్గొన్నారు.

జోరు వాన

(ఐదో పేజీ తరువాయి)

ప్రవహిస్తోంది సిద్దులూరు, ఎర్రవల్లి, అత్తెల్లి, కొంపల్లి గ్రామాల్లో భారీ వర్షం కురవడంతో వాగులు పొంగి ప్రవహించాయి. ఎర్రవల్లి గ్రామానికి వెళ్లే రోడ్డుపై నుంచి వరద ప్రవహించడంతో రాకపోకలు నిలిచి పోయాయి. పొంగి ప్రవహించిన బూర్గుపల్లి వాగులో వరద ఉధృతికి ఆటో నీటిలోనే ఆగి పోయింది. ఆటో కొట్టుకుపోకుండా తాళ్లతో కట్టి బయటకు తీశారు. చిట్టంపల్లి, ద్యాచారం, వాగులు భారీగా ప్రవహించాయి. అత్తెల్లి వాగు మూసీ వైపు ఉధృతంగా ప్రవహించడంతో పరీవాహక ప్రాంతాల్లో వేసిన వరి, బొప్పాయి పంటలు పూర్తిగా నీట మునిగాయి. నీట మునిగి నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

బురదమయంగా రైతు బజార్

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైతు బజార్ బురదమయంగా మారింది. రైతు బజార్ లోతట్టు ప్రాంతంలో ఉండడంతో వర్షం కురిసిన ప్రతీసారి రైతు బజార్ వరద నీటితో నిండి బురదమయంగా మారుతోంది. రైతులు వర్షం నీటిలో, బురదలోనే కూరగాయలు విక్రయిస్తున్నారు. తాము వర్షానికి తడుస్తున్నా.. బురదలోనే కూరగాయలు విక్రయిస్తున్నా తమ కష్టాలు ఎవరికీ పట్టడం లేదని రైతులు వాపోతున్నారు.

వర్షపాతం వివరాలు

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం కందవాడలో అత్యధికంగా 54.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. షాబాద్ మండలం చందనవెల్లిలో 48.0మి.మీ, కొత్తూరులో 31.5మి.మీ, షాబాద్ మండలం తాళ్లపల్లిలో 26.5మి.మీ, ఫరూక్‌నగర్ మండలం మొగిలిగిద్దలో 25.3మి.మీ, ఫరూక్‌నగర్ మండలం షాద్‌నగర్‌లో 18.3మి.మీ, మాడ్గులలో 15.8మి.మీ, మహేశ్వరం మండలం అమీర్‌పేటలో 12.5మి.మీ వర్షపాతం నమోదైంది. వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేటలో 34.0మి.మీ, ధారూరులో 23.5మి.మీ, కొత్తరపల్లిలో 23.0మి.మీ, తాండూరులో 19.3మి.మీ, పూడూరు మండలం పెద్దఉమ్మెంతాల్ వద్ద 15.5మి.మీ నమోదైంది. మేడ్చల్ జిల్లా మేడిపల్లి మున్సిపల్ ఆఫీసు వద్ద 30.5మి.మీ, ఉప్పల్ మండలం జీహెచ్ఎంసీ జోనల్ ఆఫీసు వద్ద 26.3మి.మీ చొప్పన వర్షపాతం నమోదైంది.


పర్వత్‌పల్లిలో వర్షానికి కూలిన ఇంటి వద్ద బాధితుడు

నవాంద్గీ పెద్ద చెరువుకు గండి



బషీరాబాద్ మండలంలోని నవాంద్గీ పెద్ద చెరువు కట్టకు గండిపడింది. నీరంతా వృథాగా ప్రవహిస్తుండడంతో కట్ట తెగిపోయే ప్రమాదం పొంచి ఉందని స్థానిక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ పెద్ద చెరువుకు రెండు తూములు ఉండగా, ఒక తూము వద్ద కట్టకు ఇప్పటికే గండి పడి ప్రమాదకరంగా మారింది. ఈ విషయం మూడు నెలల కింద సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని ఆరోపిస్తున్నారు. చెరువులోకి భారీగా నీరొస్తుందని పూర్తి స్థాయిలో నిండితే కట్ట తెగిపోవడం ఖాయమని రైతులు ఆందోళన చెందుతున్నారు.


వర్షంలో తలదాచుకున్న కూరగాయల వ్యాపారి

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చదివా

» ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి


ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డికి రాఖీ కడుతున్న పరిమళ రవీందర్

తాండూరు, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): తాను వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేశానని ప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం తాండూరు ప్రాంతంలో పర్యటించి పలు శుభకార్యల్లో పాల్గొన్నారు. అనంతరం తాండూరు పట్టణంలో మాజీ కౌన్సిలర్ గడ్డం పరిమళ రవీందర్ నివాసంలో రాఖీ కట్టించుకున్నారు. పరిమళ కూతుర్లు శైలజా, అంకిత, శృతిలతో ఆయన ముచ్చటిస్తూ ఎక్కడ చదువుకుంటున్నారని, ఏం చేస్తున్నారని అడగగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్నామని చెప్పారు. దీంతో కళాశాల చాలా బాగుంటుందని తానూ అక్కడే చదివానని చెప్పారు. బాగా చదివి ఉన్నతులవ్వాలని సూచించారు. తనకు రాజకీయ జీవితాన్ని అందించిన తాండూరును మరువనని తెలిపారు. మంత్రిగా కొనసాగిన సమయంలో ఈప్రాంతంలో శాశ్వత పనులు చేపట్టినట్లు ఆయన గుర్తుచేశారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగి ఉదయ్ శంకర్ కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, కరుణం పురుశోత్తంరావు, మాజీ కౌన్సిలర్ పరిమళ, నాయకులు గడ్డం రవీందర్, భగవాన్, తదితరులు ఉన్నారు.

సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ

» సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి


వంశీచంద్‌రెడ్డికి ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్, నాయకులు

కడ్తాల్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాలవేడుక ప్రతీక అని కాంగ్రెస్‌వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. పండుగలను ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు. కడ్తాల మండలంలో ఆదివారం ఎమ్మెల్యే నారాయణరెడ్డితో వంశీచంద్‌రెడ్డి పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకు జరిగే కాటమయ్య, పెద్దమ్మ, బీరప్ప, ఈదమ్మ, మడేలుస్వామి, మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ బోనాల ఉత్సవాలకు సంబంధించి ఆహ్వాన పత్రికను పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సత్యంయాదవ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి వంశీచంద్‌రెడ్డి, నారాయణరెడ్డిలకు అందజేశారు. వేడుకలకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు సత్యంయాదవ్ తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ, వైస్‌చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, క్యామ రాజేశ్, రాములు, మల్లేశ్ గౌడ్, కార్తీక్, బిక్షపతి, శేఖర్‌గౌడ్, శ్రీకాంత్, బిక్యానాయక్, లక్పతినాయక్, హన్మనాయక్, చేగూరి వెంకటేశ్, చందోజీ, వేణుగోపాల్, జహంగీర్, జహంగీర్‌బాబా పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కేఎస్ రత్నం

షాబాద్ గడ్డపై బీజేపీ జెండా ఎగరేద్దాం

మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

షాబాద్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): షాబాద్ గడ్డపై బీజేపీ జెండా ఎగరేద్దామని మాజీ ఎమ్మెల్యే, చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎస్ రత్నం అన్నారు. స్థానిక ముదిరాజ్ భవన్‌లో షాబాద్ గ్రామపంచాయతీలోని ఏడు పోలింగ్ బూత్‌ల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయంలో బూత్ కమిటీల పాత్ర కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రతీ కార్యకర్త నిబద్ధతతో పనిచేస్తూ కేంద్ర పథకాలను అర్హులైనవారికి అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మండల ఎన్నికల ఇన్‌చార్జి ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పీసరి సతీష్‌రెడ్డి, స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, పార్టీ మండల అధ్యక్షుడు మాణయ్య, ఉపాధ్యక్షుడు శేఖర్, ప్రధానకార్యదర్శులు హరీష్, రాజీవ్‌రెడ్డి, కోశాధికారి నారాయణ పాల్గొన్నారు.

ఫీల్డ్‌లోకి సర్వేయర్లు



» మండలానికి 10 మంది కేటాయింపు
» భూ భారతిలో పోర్టల్‌లో రిజిస్ట్రేషన్లకు సర్వే మ్యాప్
» దరఖాస్తుల పరిష్కారానికి తొలి అడుగు

తాండూరు, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): భూములు, గెట్టు పంచాయతీలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. భూమి కొలతలు సక్రమంగా ఉంటేనే భవిష్యత్‌లో రిజిస్ట్రేషన్ చేసేవిధంగా భూభారతి పోర్టల్‌ను ప్రభుత్వం రూపొందించింది. భవిష్యత్తులో జరిగే రిజిస్ట్రేషన్లు అన్నీ కర్ణాటక తరహాలో సర్వేమ్యాప్ ఆధారంగా జరుగుతాయి. ప్రధానంగా సర్వే ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేయాలని తద్వారా అక్రమాలకు చెక్ పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు సర్వేయర్ల పోస్టులను శిక్షణ ద్వారా భర్తీ చేశారు. గతంలో పకడ్బందీగా రెవెన్యూ రికార్డు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ చేయాలంటే సర్వేయర్ల సమస్య ఉండేది. ప్రస్తుతం ఈ సమస్య తీరనుంది. ప్రతీ రెండు, మూడు గ్రామాలకు ఒక సర్వే అధికారిని నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా సర్వేఆఫ్ ల్యాండ్‌లో సర్వేయర్లను భర్తీ చేసేందుకు లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ట్రైనింగ్ ఇచ్చింది. ట్రైనింగ్ పొందిన సర్వేయర్లు అంతా త్వరలో విధులోకి రానున్నారు. దీంతో భూకబ్జాలను నివారించే అవకాశమూ ఉంది.

మండలానికి 10 మంది సర్వేయర్లు

జిల్లాలో ప్రస్తుతం 200మంది ట్రెయినీ సర్వేయర్లుగా శిక్షణ పూర్తిచేశారు. మండలానికి 10మంది ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు, మూడు గ్రామాలకు ఒకరు ఉండేలా సర్వేయర్లను నియమిస్తున్నారు. ఇప్పటికే బషీరాబాద్, యాలాల మండలాలకు సర్వేయర్లు వచ్చారు. తాండూరు పట్టణం, తాండూరు మండలానికి కలిపి త్వరలో సర్వేయర్లను నియమించనున్నారు. కోట్‌పల్లి, పెద్దేముల్ మండలాలకు కలిపి సర్వేయర్లను పూర్తి స్థాయిలో నియమించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

భూ భారతితో సర్వే మ్యాప్‌తోనే రిజిస్ట్రేషన్లు

భూభారతిలో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలంటే కచ్చితంగా సర్వే మ్యాప్ ప్రామాణికం కానుంది. సర్వేయర్లు పూర్తిస్థాయిలో నియమించిన తర్వాతిది అమలయ్యే అవకాశముంది. భూములు కొనుగోలు చేసిన తర్వాత కొనుగోలుదారులు ఇబ్బందులకు గురికాకుండా ముందుగానే పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

» ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): పేదలు ఆర్థికాభివృద్ధి చెంది ఆత్మగౌరవంతో బతకాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లో ఆదివారం ఆయన పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నిర్మాణంలోని ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో ప్రతీ ఒక్కరికి మేలు జరుగుతుందన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పాలనతోనే సాధ్యమన్నారు. నిరుపేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. పదేళ్ల తర్వాత పేదలకు రేషన్‌కార్డులు ఇస్తున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గంలో ఎన్నడూలేనంత అభివృద్ధి సాధించామన్నారు. రూ.వెయ్యి కోట్లతో రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, నాయకులు నూదిని కొండల్‌రెడ్డి, బి.సాయిరెడ్డి, నరేందర్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, ఓంప్రకాశ్‌రెడ్డి, జగన్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కొత్త పంచాయతీలు.. కొత్త వారికి చాన్స్

» ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఆశావహులు

తాండూరు, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): తాండూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 36 కొత్త పంచాయతీలు ఏర్పడ్డాయి. గ్రామ పంచాయతీలు పెరగడంతో గ్రామ స్థాయిలో సర్పంచ్, వార్డుసభ్యులుగా ఎన్నికల్లో పోటీ చేసేందుకు కొత్తవారికి చాన్స్ లభించింది. దీంతో పదవులు పెరగనున్నాయి. అందులో 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలైతే యువత, మహిళలకు మరిన్ని అవకాశాలు కలగనున్నాయి. తాండూరు నియోజకవర్గంలో తాండూరు మండలంలో గతంలో 25 గ్రామ పంచాయతీలుండగా కొత్తగా ఎనిమిది ఏర్పడడంతో పంచాయతీల సంఖ్య 33కి పెరిగింది. పెద్దేముల్ మండలంలో పాతవి 25ఉండగా కొత్తగా 12ఏర్పడడంతో 37 గ్రామ పంచాయతీలకు పెరిగింది. బషీరాబాద్ మండలంలో పాతవి 36ఉండగా మూడు కొత్తగా ఏర్పడడంతో 39గ్రామ పంచాయతీలయ్యాయి. మండలంలో పాత 24గ్రామ పంచాయతీలుండగా కొత్తగా 13 ఏర్పడడంతో 37గ్రామ పంచాయతీలయ్యాయి. నియోజకవర్గాలు పాతవి 110ఉండగా అదనంగా 36ఏర్పడటంతో గ్రామపంచాయతీల సంఖ్య 146కి చేరింది. పార్టీల నాయకులు, కార్యకర్తలకు పదవుల పోటీ తప్పే అవకాశముంటుంది.

దుమ్మాలకు చెక్!

తాండూరు, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): శాఖ ఏదైనా.. అందులో పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది దుమ్మా కొట్టేందుకు వీల్లేదు. ప్రభుత్వం దుమ్మాలకు చెక్ పెట్టింది. కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ఆధార్ బేస్డ్ అటెండెన్స్‌ను ప్రతీ శాఖలో అమలు చేస్తోంది. అందులో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రులు, పంచాయతీ కార్యాలయాల్లో ఈ నిబంధనను అమలు చేసింది. వైద్యులు సమయపాలన పాటించక పోవడంతో అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం, పంచాయతీ కార్యదర్శులు కూడా అందుబాటులో ఉండడం లేదనే ఉద్దేశంతో ఈ విధానాన్ని ఈనెల 1 నుంచి అమల్లోకి తెచ్చారు. వైద్యశాఖలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, ఏరియా, జిల్లా ఆస్పత్రులు, సబ్‌సెంటర్లలో ఈ విధానం అమలుకు శ్రీకారం చుట్టారు. వైద్యశాఖ సాంకేతిక సమస్యల పేరిట యాప్‌ను చాలామంది డౌన్‌లోడ్ చేసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందులో లోకేషన్ షేర్ అవుతుంది. ఏ సమయానికి వచ్చారు, ఏ సమయానికి వెళ్తున్నారు, నెలలో ఎన్నిసార్లు గైర్హాజరు అయ్యారనే వివరాలు ఈ కొత్త విధానం ద్వారా నమోదవుతుంది. జీతాల చెల్లింపు సైతం ఈ అటెండెన్స్ ఆధారంగా చెల్లింపు చేస్తారు. ప్రస్తుతం జిల్లా అధికారుల వద్ద పూర్తిగా వివరాలన్నీ నిక్షిప్తం అవుతుండడంతో అక్రమాలకు చెక్ పడనుంది.

తాండూరు అభివృద్ధే లక్ష్యం

● ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, బిషప్ ఎ.సిమోన్‌లను సన్మానిస్తున్న కిరణ్

తాండూరు, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): అన్ని వర్గాల ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా తాండూరు ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నానని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి తెలిపారు. తాండూరు మెథడిస్ట్ సంఘాలు బిషప్ ఎ.సిమోన్‌కు ఆదివారం ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మెథడిస్టిక్ చర్చిల అభివృద్ధికి కృషిచేస్తానని చెప్పారు. క్రిస్టియన్, మైనార్టీ వర్గాల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తాండూరు నియోజకవర్గ బిషప్ ఎ.సిమోన్‌ను నూతనంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, బిషప్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాండూరు క్రిస్టియన్, మైనార్టీ ప్రెసిడెంట్ వి.కిరణ్, డిస్ట్రిక్ సూపరింటెండెంట్ జనార్ధన్, కోట్‌పల్లి మార్కెట్‌కమిటీ చైర్మన్ అంజయ్య, కాంగ్రెస్ నాయకులు మధుసూధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శంకర్, భీమయ్య, గోపాల్, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

విలియమూన్ ఆస్తుల పరిరక్షణకు తోడ్పాటునందిస్తా: బిషప్ ఏ సిమన్

పట్టణంలోని పూర్వకాలం నాటి విలియమూన్ ఆస్తుల పరిరక్షణకు తన తోడ్పాటును అందిస్తానని బిషప్ ఏ సిమన్ ప్రకటించారు. ఆయన తాండూరు పట్టణ శివారులో ఆదివారం జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మెథడిస్ట్ చర్చి ప్రతినిధులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా తన పరిధిలో ఉన్న మెథడిస్ట్ చర్చిల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. చర్చిల ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నామని ప్రకటించారు. మెథడిస్ట్‌లకు పూర్వ వైభవం తెస్తామని వెల్లడించారు. తాండూరు ప్రాంతంలోని మెథడిస్ట్ చర్చిలు పూర్వకాలం నాటివి అని వాటి అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

ఉచిత వైద్యశిబిరాలను వినియోగించుకోవాలి



మందులు అందజేస్తున్న కొండల్‌రెడ్డి

ఘట్‌కేసర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి అన్నారు. సంస్కృతి టౌన్‌షిప్‌లో మాజీ కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాదరావు ఆధ్వర్యంలో ఆదివారం నీలిమ ఆస్పత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో టౌన్‌షిప్ సిబ్బందితోపాటు స్థానికులు భారీగా పాల్గొన్నారు. అనంతరం 50శాతం రాయితీ కార్డులు, మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భరత్‌రెడ్డి, అశిష్ పాల్గొన్నారు.

భగీరథ నీరు వృథా



పైపులైన్ లీకేజీతో వృథా అవుతున్న తాగునీరు

దుద్యాల, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోలెపల్లి గ్రామ పంచాయతీలోని మొదటి వార్డులో మిషన్ భగీరథ పైపులైన్ పగిలి తాగునీరు వృథాగా పోతోంది. కొద్ది రోజులుగా నీరు వృథాగా వెళ్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోయారు. పైపులైన్ లీకేజీతో నీరు మురుగు కాల్వలోకి వెళ్లి తిరిగి పైపులైన్‌లో చేరుతుందని ప్రజలు చెబుతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు లేక.. మూలన పడి!



ఏడాదిగా మూలనపడిన చెత్తసేకరణ ఆటో

చెత్తతరలించే ఆటో మరమ్మతులకు నోచుకోక మూలన పడింది. తాండూరు మున్సిపాలిటీ ఆవరణలో ఏడాది కాలంగా మరమ్మతుల లేక నిరుపయోగంగా మారింది. దీంతో ఆటోకు ఉన్న పరికరాలు చోరీకి గురవుతున్నాయి. మున్సిపాలిటీ ఆటోలు, ట్రాక్టర్ల మరమ్మతు చేపట్టామని పేర్కొంటూ రూ.లక్షల్లో బిల్లులుమాత్రం చెల్లింపులు చేస్తున్నారు. నిత్యం కార్యాలయంలోనే ఉండే కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు ఈ ఆటో కనిపించడంలేదా? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా చెత్త సేకరణ ఆటోను మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

- తాండూరు, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి)

శిథిలావస్థలో పురాతన భవనాలు



కులకచర్లలోని బాలుర ఉన్నత పాఠశాల పాత భవనం

కులకచర్ల, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): కులకచర్ల బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గతంలో నిర్మించిన పాత భవనాలు శిథిలావస్థకు చేరాయి. ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది. కొత్తగా నిర్మించిన గదుల్లో పాఠశాలను కొనసాగిస్తున్నారు. ఇప్పటికీ పాత భవనం గదులను నేలమట్టం చేయలేదు. ప్రస్తుతం పాడుబడిన భవనాల్లో విష సర్పాలు సంచరిస్తున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఎప్పుడు కూలుతాయోననే భయాందోళన చెందుతున్నారు. ఒకప్పుడు పాడుబడిన భవనంతో పాటు పక్కనే ఉన్న సైన్స్ భవనంలో తరగతులు నిర్వహించే వారు. వెనక ఉన్న ఖాళీ స్థలంలో కొత్త గదులు నిర్మించడంతో అందులో తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో పాత రెండు భవనాలను వదిలివేయడంతో శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. వీటిని నేలమట్టం చేసి కొత్త భవనాలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఇక్కడ ప్రభుత్వ కళాశాల లేదు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి స్పందించి జూనియర్ కళాశాల మంజూరు చేయాలని, కళాశాల భవనం ఇక్కడ నిర్మిస్తే అందరికి అందుబాటులో ఉంటుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించాం

కులకచర్ల బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న పాత భవనాల కూల్చివేతకు కలెక్టర్, సీఈవో, డీఈవోలకు నివేదికలు పంపించాం. ఆదేశాలు రాగానే చర్యలు తీసుకుంటాం. **- హబీబ్ అహ్మద్, ఎంఈవో**



శిథిలావస్థలో సైన్స్ ల్యాబ్

క్రమబద్ధీకరణకు మోక్షమెప్పుడో!

(ఐదో పేజీ తరువాయి)

మెసేజ్‌లు పంపారు. 12,589 దరఖాస్తుల్లో 3,609 మంది దరఖాస్తుదారులు ప్రభుత్వానికి డీడీల రూపంలో డబ్బులు కూడా చెల్లించారు. మిగతావారు చెల్లించాల్సి ఉంది. ఇలా డీడీ రూపంలో ప్రభుత్వానికి కోట్ల రూపాయల్లో ఆదాయం వచ్చింది. తర్వాత ఎన్నికలు రావడం ప్రభుత్వం మారిపోవడం జరిగింది. అప్పటినుంచి క్రమబద్ధీకరణకు దరఖాస్తుదారులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. డబ్బులు చెల్లించినా దరఖాస్తుదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. డీడీలు చెల్లించి ఏళ్లు గడుస్తున్నా క్రమబద్ధీకరణ ఎందుకు చేయడం లేదని అధికారులను ప్రశ్నిస్తున్నారు. ప్రజావాణిలో సైతం ఫిర్యాదులు చేస్తున్నారు.

ఎటూ తేల్చని ప్రభుత్వం!

క్రమబద్ధీకరణపై ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని అధికారులు చెబుతున్నారు. 59 జీవోపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోవడం లేదని, ప్రభుత్వ ఆదేశాలు రాగానే సమస్యను పరిష్కరిస్తామని చెబుతున్నారు. అనర్హులు కూడా తమ భూములను క్రమబద్ధీకరించుకునేందుకు అక్రమంగా 59 జీవోను వాడుకున్నారని, దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రకటించింది. దీంతో అర్హులైన పేదలు ఇబ్బందులు పడుతున్నారు. నగర శివారులో ఉండటం, అన్నీ విలువైన భూములు కావడంతో జిల్లాలో క్రమబద్ధీకరణపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోవడం లేదని తెలిసింది. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాతోపాటు రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో కూడా క్రమబద్ధీకరణకు మోక్షం లభించడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం 59 జీవోపై నిర్ణయం తీసుకొని న్యాయం చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

రైతు బీమాకు వేళాయె!

(ఐదో పేజీ తరువాయి)

దరఖాస్తు చేసుకునేందుకు మరోసారి అవకాశం కల్పించారు. నామినీగా రైతు తమ కుటుంబ సభ్యులనే ఎంపిక చేసుకోవాలి. ఇతరులను నామినీగా సూచిస్తే తమ మధ్య ఉన్న బంధుత్వాన్ని నిర్ధారించాల్సి ఉంటుంది. గతంలో ఇచ్చిన వారిని కాకుండా కొత్త నామినీని కూడా ఎంచుకునే అవకాశం కల్పించారు.

15,920 మంది కొత్త రైతులు

ఈ ఏడాది కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు జారీ అయిన రైతులకు బీమా సదుపాయం కల్పించేందుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. జూన్ 5వ తేదీ వరకు పట్టా పాస్ పుస్తకాలు జారీ అయి 18 నుంచి 59 ఏళ్లలోపు వయస్సు కలిగిన రైతులు రైతు బీమా పథకానికి అర్హులు. జిల్లాలో కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులు 15,920 మంది రైతులు ఉన్నారు. పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాల జిరాక్స్ కాపీలతో 13వ తేదీలోగా వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలి. గతంలో ఈ పథకంలో ఉండి ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా, ఇతర వివరాలు తప్పుగా నమోదైన రైతులు సవరించుకునేందుకు 12వ తేదీ వరకు గడువు విధించారు. ఇది వరకు రైతు బీమా పథకంలో ఉన్న పాత రైతులకు బీమా సదుపాయం యథావిధిగా వర్తింపజేసి ఐడీ నంబర్లు జారీ చేయనున్నారు. ఇదిలా ఉంటే, మరణించిన రైతులతో పాటు వయో పరిమితి దాటిన రైతుల వివరాలను బీమా పథకం నుంచి తొలగించనున్నారు.

నేడు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు

బొంరాస్‌పేట్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో సోమవారం ధ్వజస్తంభం, శిఖర, నాభిశిల ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9గంటలకు గణపతి పూజ, గోపూజ, ధ్వజారోహణం, అంకుర్పారణ తదితర పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 12న గోపూజ, అవాహిత దేవత పూజ, ధాన్యాధివాసం, పుష్పాధివాసం, నవగ్రహ హోమం, సింధూర అభిషేకం, 13న ధ్వజస్తంభ యంత్ర ప్రతిష్ఠాపన, పూర్ణాహుతి తదితర పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

16న తాండూరుకు మందకృష్ణ రాక



తాండూరు: వివరాలు వెల్లడిస్తున్న మల్లికార్జున్ మాదిగ

తాండూరు, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విధంగా చేయూత పించన్ పెంచే వరకూ పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ తెలిపారు. తాండూరులో ఆదివారం వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్ తాండూరు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. ఈనెల 16వ తేదీన దివ్యాంగుల, చేయూత పింఛన్‌దారుల నియోజకవర్గ సన్నాహక సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు వారు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతులకు చేయూత పింఛన్‌దారులకు రూ.4వేలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. సన్నాహక సభకు పింఛన్‌దారులందరూ తరలిరావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్, మాజీ జిల్లా అధ్యక్షుడు మెట్ల ఆశన్న, నాయకులు బి.కృష్ణ, స్వామి దాస్, మహేందర్, సూర్య ప్రకాశ్, ఉమాశంకర్, బలరామ్, సీహెచ్ రవికుమార్, నరేశ్, వెంకటేశ్, ప్రకాశ్, అనిల్, పెంటప్ప, రాములు, శివకుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

తాండూరు రూరల్: ఈనెల 16వ తేదీన దివ్యాంగుల, చేయూత పెన్షన్‌దారుల సన్నాహక సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి గట్టుగల్ల ప్రశాంత్ మాదిగ పిలుపునిచ్చారు. వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్ తాండూరు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం తాండూరు మండల అధ్యక్షుడు జగదీష్ మాదిగ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి గట్టుగల్ల ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, మాజీ అధ్యక్షుడు ఆశన్న మాదిగ ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు.

నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలి



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

ఘట్‌కేసర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): నేటి యువత అంబేడ్కర్ ఆశించిన నవసమాజ నిర్మాణానికి కృషి చేయాలని ప్రబుద్ధ భారత్ సంస్థ ప్రతినిధి మీసాల అరుణ్ కుమార్, స్థానిక అంబేడ్కర్ యువజనం సంఘం నాయకుడు కె.రవి అన్నారు. అంబేడ్కర్‌కు నివాళి కార్యక్రమంలో ఘట్‌కేసర్‌లోని ఎదులాబాద్ రోడ్డులో గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత సమయాన్ని వృథా చేయకుండా ఆయా రంగాల్లో రాణించాలన్నారు. దేశంలో ప్రజలు ఎంత కాలం మనుషులుగా గుర్తించబడరో అంతకాలం తిరుగుబాటు గీతం పాడుతూనే ఉంటానన్న ప్రజాయుద్ధనౌక గద్దర్ మాటలను గుర్తు చేశారు. అనంతరం గద్దర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సింగరావు, రాందాస్, నారాయణ, జగదీశ్, అంజయ్య, శ్రీకాంత్, మహేశ్వరీ, సిద్దయ్య, రాజు, ఉపేందర్, వివేక్, లలిత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల జాతర



అమ్మవారిని దర్శించుకున్న డాక్టర్ భద్రారెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొర్రెములలో ఆదివారం బోనాల పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. బోనాల జాతరకు మల్లారెడ్డి గ్రూప్ ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ భద్రారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పోచమ్మ, మహంకాళి ఆలయాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు ఆలయాలకు వెళ్లి అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సంజీవ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు, మాజీ సర్పంచులు కవిత, వెంకటేష్‌గౌడ్, శివశంకర్, బిక్షపతిగౌడ్, మాజీ ఎంపీటీసీ రవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు



దుద్యాల: కుదురుమళ్ల గ్రామ నడిబొడ్డున విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

దుద్యాల, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కుదురుమళ్ల గ్రామంలో 33కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ గ్రామ నడిబొడ్డున కంచె లేకుండా ప్రమాదకరంగా ఉంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను మరో చోటుకు మార్చాలని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను మరో చోటుకు మార్చాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యప్రకాశ్‌రెడ్డి కోరారు.

యాలాల: మండలంలోని బెన్నూరు గ్రామంలో గ్రామానికి విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్ ముళ్ల పొదలతో నిండిపోయింది. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ముళ్లపొదలు పేరుకుపోయాయి. గతంలో లక్ష్మారెడ్డి ఇంటిదగ్గర ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఇళ్లు వెలిశాయి. ఇళ్ల మధ్యలో ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని చుట్టుపక్కల ఇళ్ల యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇక్కడి నుంచి వేరేచోట మార్చాలని లక్ష్మారెడ్డితోపాటు పలువురు కోరుతున్నారు.



యాలాల: బెన్నూరులో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన ముళ్ల పొదలు

వివాహ వేడుకకు ఎమ్మెల్యే హాజరు



వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, నాయకులు

యాలాల, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగసముందర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు భోజిరెడ్డి కురుడి వివాహం ఆదివారం జరిగింది. తాండూరులోని వినాయక కన్వెన్షన్‌లో జరిగిన ఈ వివాహానికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అక్బర్ బాబా, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్

తాండూరు, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): తాండూరు పట్టణం ఇంద్రానగర్‌లోని రామ మందిర్ పునర్నిర్మాణానికి మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రూ.51వేలు విరాళంగా అందజేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఆలయంలో కమిటీ సభ్యులకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భజన మండలి భక్తులు ఉన్నారు.

క్రైం కార్నర్

కిరాణ దుకాణంలో చోరీ

ధారూరు, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ధారూరు కమాన్ సమీపంలోని కిరాణ దుకాణంలో శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత చోరీ జరిగింది. బాధితుడు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ధారూరుకు చెందిన దోమ ఆంజనేయులు కమాన్ సమీపంలో కిరాణ దుకాణం నిర్వహిస్తున్నాడు. శనివారం సంత గిరాకీ ముగిసిన తర్వాత రాత్రికి దుకాణానికి తాళం వేసి ఇంటికి వెళ్లాడు. అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తుతెలియని వ్యక్తులు దుకాణం తాళాన్ని రాడ్‌తో తొలగించి లోపలికి ప్రవేశించారు. దుకాణంలోని గల్లా పెట్టెలో ఉన్న చిల్లర డబ్బులతో పాటు గిరాకీ అయిన డబ్బులను చోరీచేశారు. దుకాణంలో దాదాపు రూ.10వేల వరకు నగదు చోరీ అయిందని యజమాని ఆంజనేయులు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు దుకాణాన్ని పరిశీలించి విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

బీజేపీ రాష్ట్ర కోశాధికారిని కలిసిన బీజేపీ నాయకులు



శాంతికుమార్‌తో బీజేపీ నాయకులు

దుద్యాల, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్‌ను పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు విశ్వనాథం, దుద్యాల మండల కమిటీ నాయకులు కలిశారు. ఆయనను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి దుద్యాల మండల అభివృద్ధి, పార్టీ బలోపేతంపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుద్యాల మండల మాజీ అధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి బల్‌రాం యాదవ్, మణికంఠ గౌడ్, శ్రీకాంత్, శివకుమార్, ఆంజనేయులు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం



కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ప్రహ్లాద్‌రావు

కులకచర్ల, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర నాయకుడు కరణం ప్రహ్లాద్‌రావు అన్నారు. మహాసంపర్క్ అభియాన్‌లో భాగంగా ఆదివారం కులకచర్లలో పార్టీ మండల అధ్యక్షుడు గుడాల వెంకటేశ్ ఆధ్వర్యంలో పరిగి బీజేపీ ఇన్‌చార్జి మారుతి కిరణ్ బునేటితో కలిసి ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి గురించి వివరించారు. స్థానిక సంస్థల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అంజిలయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కేశవులు, అసెంబ్లీ కన్వీనర్ నర్సింహా, చౌడాపూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మహిపాల్, బిచ్చయ్య, బందెయ్య, హనుమంతు, నరేశ్ పాల్గొన్నారు.

సత్యసాయి గ్రామోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్‌రావు

ధారూరు, ఆగస్టు10(ఆంధ్రజ్యోతి): శ్రీసత్యసాయి గ్రామోత్సవ సంబురాలను ఘనంగా నిర్వహించుకోవాలని శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, తెలంగాణ రాష్ట్ర మెడికల్ సమన్వయకర్త భాస్కర్‌రావు తెలిపారు. కేరెల్లిలోని సత్యసాయి గ్రామీణ సార్వజనీక కేంద్రం 25వ వార్షికోత్సవ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సత్యసాయిబాబా శత జయంతి వేడుకల సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా గ్రామోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 306గ్రామాల్లో శ్రీ సత్యసాయి గ్రామ అనందోత్సవ సంబురాల పేరిట ఆగస్టు 23, 24తేదీల్లో సంబురాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సేవాదళ్ సభ్యులు ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.శ్రీసత్యసాయి సేవాసంస్థల జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ ఠాకూర్, ప్రధాన కార్యదర్శి ఎం.ప్రేమ్‌కుమార్, సత్యసాయి సేవాసమితి, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

రెడ్డి భవనం అధ్యక్షుడిగా ప్రభాకర్‌రెడ్డి



కార్యవర్గసభ్యులను సన్మానిస్తున్న రెడ్డి సంఘం సభ్యులు

కీసర, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): కీసరగుట్ట రెడ్డి భవనం అధ్యక్షుడిగా రామిడి ప్రభాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. కీసరగుట్టలో ఆదివారం రెడ్డి సంక్షేమ భవనం నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కీసర గ్రామానికి చెందిన సహకార సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కీసరగుట్ట ట్రస్ట్‌బోర్డు సభ్యుడు నల్లా మధుసూదన్‌రెడ్డి(కీసర), ఉపాధ్యక్షుడిగా మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి(దమ్మాయిగూడ), గుర్రం కృష్ణారెడ్డి(కీసర), జలాల్‌పురం సత్తిరెడ్డి(కీసర), సంయుక్త కార్యదర్శిగా ఎడ్లల సురేందర్‌రెడ్డి(హెచ్‌బీ కాలనీ), కోశాధికారిగా నూకలగూడెం సత్తిరెడ్డి(కీసర), సహ కోశాధికారిగా వెంకటేశ్వర్‌రెడ్డి(బండ్లగూడ), వీరితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

కుంగ్‌ఫూ, కరాటే పోటీల్లో ప్రతిభ



ప్రతిభ కనబర్చిన విద్యార్థినులతో కరాటే మాస్టర్

కొడంగల్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన కుంగ్‌ఫూ, కరాటే పోటీల్లో కొడంగల్ పట్టణంలోని కేజీబీవీ విద్యార్థినులు సత్తాచాటారు. కళాశాలకు చెందిన రాధిక అండర్-16 విభాగంలో బంగారు పతకం సాధించినట్లు కరాటే మాస్టర్ ఎండీ.కరీం తెలిపారు. అండర్-15 విభాగంలో పదోతరగతి విద్యార్థినులు శివనీల, వైట్ బెల్టు విభాగంలో జ్యోతి, నవ్యశ్రీ, అక్షిత, శిరీష బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను కేజీబీవీ ప్రత్యేకాధికారి స్రవంతి అభినందించారు.